విద్యార్థులకు వినికిడి పరీక్షలు

విద్యార్థులకు వినికిడి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లాలో చదువుతున్న 0-18 సంవత్సరాల వయస్సుగల వినికిడి లోపం గల విద్యార్థులకు వి హియర్, హియర్ నూ సంస్థ ఆధ్వర్యంలో గురువారం వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 65 మందికి పరీక్షలు చేశారు. 57 మందికి వినికిడి పరికరాలు అవసరమవుతాయని త్వరలో పరికరాలను అందిస్తామని జిల్లా విలీన విద్య సమన్వయ కర్త ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఐఆర్పీలు నాగరాజు, నరేశ్, రవి, విజయ్, రాజశేఖర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య..

తిరుమలేశ్(ఫైల్)

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 15 : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖానాపూర్‌లో జరిగింది. ఎస్ఐ జీ లింబాద్రి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పద్మావతీ నగర్ కాలనీకి చెందిన గాండ్ల తిరుమలేశ్ (52)కు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. రెండేళ్ల క్రితం అప్పు తీసుకొచ్చి పెద్ద కూతురు పెండ్లి చేశాడు. పెండ్లికి చేసిన అప్పులు ఏలా తీర్చాలని కొద్ది రోజులుగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది శాంతినగర్ శివారులో గురువారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. తిరుమలేశ్ భార్య రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

PUBLIC NOTICE
All the general public here by informed that **RIZWANA BEGUM W/o SHAIK AHMED** Occ: Household, R/o H.no. **4-3-58/32a, Narsimha Nagar - Bhainsa, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no 101 in Sy no. 91/ఆ/2 & 91/ఉ3ఆ/1/2, total admeasuring area 1000 Sq feet =111.11 Sq yards situated at Hasgul village, R/M Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East 20 wide road, West: plot no. 82. North: plot no 102, South: 25 wide road. At present **RIZWANA BEGUM W/o SHAIK AHMED** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.
Hence this notice.
Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H.No.1-3-456, Shastrinagar, Nirmal
Dist. Nirmal-504106,Cell:9959298938

PUBLIC NOTICE
All the general public here by informed that **SHAIK JAVEED S/O SHAIK RASHEED**, **Occ: Business, R/o.H.no.3-5-1-40/16/2a, Asad Baba Nagar - Bhainsa, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no. 25 in Sy no. 140, total admeasuring area 30x30=900 Sq. feet = 100 Sq. yards situated at Bhainsa, under limits of Bhainsa municipality. Dist. Nirmal, Telangana State which is bounded by East: plot no. 43, West: 20' wide road, North: plot no. 26, South: plot no. 24. At present **Shaik Javeed S/o Rasheed** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.
Hence this notice.
Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H.No.1-3-456, Shastrinagar, Nirmal
Dist. Nirmal-504106,Cell:9959298938

PUBLIC NOTICE
All the general public here by informed that **MR. GONELA POSHETTY S/o VITTAL, Occ Business, R/o H.no.5-115 Tanoor, Mandal: Tanoor Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of **Schedule - A** The open place of House No 2-48part admeasuring 728.00 Sq. feet =80.88 Sq yards situated at Tanoor Dist. Nirmal Telangana State which is bounded by East:Remaining part of Open place of H.No.2-48 West:Main Road & Remaining part of Open place of H.No 2-48. North:House of Muneer khan South:House of Devla Babu & Remaining part of Open place of H.No.2-48 **Schedule-B** The open place of House No:2-48/1 (Assessment No. 1507) admeasuring 108.00 Sq. feet =12:00 Sq yards situated at Tanoor, Dist. Nirmal Telangana State which is bounded by East: Open place of G Poshetty (vendee). West: Main Road North Open place of G Poshetty (vendee). South: House of Devla Babu At present **Mr. Akulolla Laxman S/o Linganna** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s Shriram Finance Ltd., Branch. Nirmal for the purpose of Small & Medium Enterprises loan
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered
Hence this notice
Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H.No.1-3-456, Shastrinagar, Nirmal
Dist. Nirmal-504106,Cell:9959298938

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

గ్రామాల్లో 'ఉపాధి' జాతర

- పేద కుటుంబాలకు ప్రయోజనం
- గ్రామసభల్లో పనులకు ఆమోదం
- 1,95 కోట్ల పని దినాలే లక్ష్యం
- ఈ ఏడాది రూ.8 కోట్ల 91 లక్షల బడ్జెట్‌కు ఆమోదం

దస్తురాబాద్, ఫిబ్రవరి 15 : ఉపాధి హామీ పథకానికి సంబంధించిన 2024-2025 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను రూపొందించి గ్రామాల్లో ఆమోదం తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది కూలీలకు అధిక పని దినాలు లభించనున్నాయి. మాజీ సర్పంచ్‌లు, అధికారుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల్లో ఉపాధి గ్రామసభలు నిర్వహించారు. ఇందులో గుర్తించిన పనులకు ఆమోదం తెలిపి తీర్మానించారు. పనుల రూపకల్పనకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. కాగా గతేడాది మొత్తం బడ్జెట్ కంటే కోటి 24 లక్షల 45 వేలు పెరిగింది.ఈ సంవత్సరం మొత్తం 8 కోట్ల 91 లక్షల బడ్జెట్‌ను ఆమోదించారు.

ఉపాధి గ్రామసభ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు (ఫైల్)

ఉపాధి హామీలో పనులు..

ఉపాధి హామీ పథకంలో 110 రకాలు పనులున్నాయి. ఇందులో 26 నుంచి 30 వరకు కావాల్సిన పనులను గుర్తించారు. ఆయిల్ పాం తోటల పెంపకం, ప్రధానంగా నర్సరీల ఏర్పాటు, హరితహారం మొక్కల సంరక్షణ, నీటి కుంటలు, కందకాలు తవ్వ డం, పూడిక తీత, పశువుల పాకాలు, గొర్లు, మేకల పాకాలు, పశుగ్రాసం పెంచడం, పండ్ల తోటలు, ఇంకుడు గుంతల నిర్మాణం, గ్రామాభివృద్ధి, పంటల పొలాలకు మట్టి రోడ్డు నిర్మించడం, వివిధ రకాల పనులున్నాయి. గ్రామసభలో అవసరమైన పనులను ఆమోదించవచ్చు.

పనుల కల్పన ఇలా..

2024-2025 ఆర్థిక సంవత్సరంలో మండలంలో ఉపాధిహామీ పనులు చేపట్టేందుకు అధికారులు కార్యాచరణను ప్రారంభించారు. మండలంలో 21 గ్రామాల్లో ఉన్నాయి. మండలంలో దాదాపు 4 వేల జాబ్ కార్డులు ఉండగా 1,95,178 పని దినాలను కల్పించనున్నారు. రూ.5 కోట్ల 30 లక్షల, 88 వేలు కూలీలు చేపట్టిన పనులకు చెల్లించనున్నారు. సామగ్రి కోసం రూ.3 కోట్ల 1 లక్షల,7 వేలను

దస్తురాబాద్ : పనులు చేస్తున్న కూలీలు

కేటాయించారు. మొత్తం మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉపాధి పనుల కోసం రూ.8 కోట్ల 91 లక్షల 96 వేల బడ్జెట్‌ను ఆమోదించారు.

నిరుపేదలకు ప్రయోజనకరం..

వంద రోజుల పనిని కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తాం. ఉపాధి హామీ ద్వారా పల్లెల్లో అభివృద్ధి పనులు చేపడుతాం. నిరుపేద కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనుల కోసం రూ. 8 కోట్ల 91 లక్షల బడ్జెట్‌ను ఆమోదించారు. ఉపాధి హామీ ప్రయోజనాలను రైతులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. గ్రామ సభల ద్వారా పనులను గుర్తిస్తున్నాం. నూతన జాబ్ కార్డులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి. ప్రస్తుతం ఉన్న జాబ్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం ఉంది.

- బీ రవి ప్రసాద్, ఏపీవో

దస్తురాబాద్ : పూజలు చేస్తున్న బంజారా కులస్తులు

ఘనంగా సేవాలాల్ జయంతి

భైంసా, ఫిబ్రవరి 15 : పట్టణంలోని వికాస్ హైస్కూల్‌లో గురువారం బంజారాల ఆరాధ్య నాయకుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ రఘునాథ్, కరస్పాండెంట్ రవీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మున్యాల తండాలో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 15 : మండలంలోని మున్యాల తండా గ్రామంలోని శ్రీ జగదాంబ,శ్రీ సంత్ సేవాలాల్ ఆలయంలో గురువారం బంజారా కులస్తులు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి, భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పెంబిలో..

పెంబి, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంతో పాటు తాటిగూడలో సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో బంజా రా ర్యాలీ నిర్వహించారు. నాయకులు భూక్యా గోవింద్, తానాజీ, రవి, నామ్‌దేవ్ పాల్గొన్నారు.

మసల్గాతండాలో..

తానూర్, ఫిబ్రవరి 15 : మసల్గాతండాలో సంత్ సేవాలాల్ జయంతిని గ్రామస్తులు నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి మాజీ ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీటీసీ సిరిమెల్లా లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పుండ్లిక్, నాయకులు శివాజీపటేల్, చిన్నారెడ్డి, బండారే సోమేశ్, కృష్ణ, ఎస్ఐ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పెంబి : ర్యాలీ తీస్తున్న బంజారా ప్రజలు

ఉషూ కేంద్రాన్ని పరిశీలించిన డీవైఎస్వో

ఉషూ క్రీడలను పరిశీలిస్తున్న నాపేఖాన్

భైంసా, ఫిబ్రవరి 15 : ఖేల్ ఇండియా ఉషూ కేంద్రాన్ని గురువారం డీవైఎస్వో నాఫే ఖాన్ సందర్శించారు. భైంసాలో జరుగుతున్న ఉషూ క్రీడలను ఆయన పరిశీలించారు. ఈ క్రీడలతో ప్రతి ఒక్కరూ తమకు తాము ఆత్మ రక్షణ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇందులో కోచ్ శ్రీరాముల సాయికృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయం సందర్శన

సీఈవో గోవింద్‌ను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 15 : జడ్పీ సీఈవో గోవింద్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. మండలానికి తొలిసారిగా రావడంతో ఎంపీపీ అడ్వాల పద్మ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. అనంతరం గ్రామంలో నర్సరీని పరిశీలించారు. ఎండాకాలం నేపథ్యంలో నర్సరీలో మొక్కలకు రోజుకు రెండు సార్లు నీరందించాలని సూచించారు. డిప్యూటీ సీఈవో శంకర్, ఎంపీడీవో రాంప్రసాద్, ఏపీవో ప్రమీల, ఎంపీవో నసీరొద్దీన్, నాయకులు అడ్వాల రమేశ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు అధికారుల బాధ్యతల స్వీకరణ

భైంసాటౌన్ : ఎంపీడీవో సుధాకర్ రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ, కార్యదర్శులు

దస్తురాబాద్ : తహసీల్దార్‌ని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముధోల్, ఫిబ్రవరి 15 : ముధోల్ ఎంపీడీవోగా బీ రాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయిలో ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై ముధోల్‌కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సురేశ్‌బాబు రుద్రూర్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్ శాలువాతో సత్కరించారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, ఫిబ్రవరి 15 : తహసీల్దార్‌గా సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీవోగా కే రమేశ్ బాద్యతలను స్వీకరించారు. కాగా గురువారం ఆయా కార్యాలయాల్లో వారిని గురువారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్, యూత్ అధ్యక్షుడు గుండా నరేశ్, నాయకులు చుంచు భూమన్న, పుల్యా నాయక్, తిప్పని రంజిత్, శ్రీనివాస్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు. డిప్యూటీ తహసీల్దార్‌గా యాదవ రావు బాధ్య తలు స్వీక రించారు. ఇక్కడ పని చేసిన డిప్యూటీ తహసీల్దార్ తెలంగ్‌రావు నిజామాబాద్ జిల్లాలోని నవీపేటకు బదిలీపై వెళ్లారు. భైంసా ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ యాదవ రావు బదిలీపై ఇక్కడి వచ్చారు. తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఆర్ఐ గంగన్న, తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 15 : డిప్యూటీ తహసీల్దార్‌గా అబ్దుల్ అజీజ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన గంగాధర్ బదిలీపై నిజామాబాద్ జిల్లాకు వెళ్లగా ఆయన స్థానంలో అబ్దుల్ అజీజ్ నవీపేట్ నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. తహసీల్దార్ జానకీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 15 : తహసీల్దార్‌గా బీ స్వాతి బాధ్యతలు స్వీకరించినారు. ఇదివరకు పనిచేసిన తహసీల్దార్ బదిలీపై నిజామాబాద్ జిల్లాకు వెల్లడంతో ఆమె స్థానంలో నూతన తహసీల్దార్ భాద్యతలు స్వీకరించారు. అనంతరం తహసీల్దార్ కార్యలయ అధికారుల బృందం ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్ కుమార్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

అధికారులకు సన్మానం

మామడ, ఫిబ్రవరి 15 : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సుధాకర్‌ను మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలా నా, రాజన్న, మధుకర్‌రెడ్డి, చిన్నయ్య, రాజరెడ్డి, సాయిరెడ్డి తదితరులు ఉన్నారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సుశీల్ రెడ్డిని కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. పొన్కల్ మాజీ సర్పంచ్ కమల, మాజీ సర్పంచ్ భూమేశ్వర్ దంపతులు సన్మానించారు. ముదానీర్ హుస్సేన్, విద్యాసాగర్, ముత్యం, శంకర్ తదితరులు ఉన్నారు.

భైంసాలో..

భైంసాటౌన్, ఫిబ్రవరి 15 : భైంసా నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డిని ఎంపీపీ రజాక్, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎంపీటీసీ మాణిక్, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు ప్రవీణ్, చాట్ల గాయత్రి, సరస్వతి, రాజశేఖర్, ఆనంద్ రావు, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్యను పెంచాలి

దస్తురాబాద్, ఫిబ్రవరి 15 : ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని సంబంధిత అధికారులను, సిబ్బంది ఎంపీడీవో కే రమేశ్ ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. ఎంపీవో అనిల్ కుమార్, ఏపీవో రవి ప్రసాద్, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కడెం, ఫిబ్రవరి 15 : సారంగాపూర్ గ్రామ ప్రత్యేకాధికారి రవి కమార్‌ను నాయకులు, గ్రామస్తులు పంచాయతీ కార్యాలయంలో గురువారం కలిశారు. ఈ సందర్భాంగా గ్రామంలో డ్రైనేజీ,రోడ్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయనను సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి మోబినొద్దీన్, కారోబార్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు కోట శ్రీనివాస్, జెట్టి నర్సయ్య, కుమ్మరి విజయ్, గంగా నర్సయ్య, వంగ మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి బోనాలు

దస్తురాబాద్, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంతోపాటు, పలు గ్రామాల్లో పోచమ్మ తల్లులకు గురువారం మహిళలు చలి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయమే బోనాలతో పోచమ్మ తల్లుల ఆలయాలకు చేరుకొని బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలను చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాక్టికల్స్‌కు హాజరుకావాలి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 15 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులందరూ శుక్రవారం జరిగే ఇంగ్లిష్ ప్రాక్టికల్, ఈ నెల 19న జరిగే పర్యావరణ విద్య పరీక్షకు హాజరుకావాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పరశురాం తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగే ఈ పరీక్షకు హాజరు కాకపోతే వార్షిక పరీక్షలో అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులు అయిన వారికి పాస్ మెమోలు నిలిపివేస్తామని తెలిపారు.

ఏ విటమిన్ లోపం వల్లే రేచీకటి

కుభీర్, ఫిబ్రవరి 15 : ఏ విటమిన్ లోపంతోనే రేచీకటి వస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీ కవిత సూచించారు. కుభీర్‌లోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలు, తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విటమిన్ ఏమాత్రలు వాడితే రేచీకటిని తరిమి కొట్టవచ్చని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు మాత్రలు వేశారు. అంగన్‌వాడీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్ సత్యశీల, ఆశ కార్యకర్త గిరిజ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

విజేతలకు బహుమతులను అందజేస్తున్న జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, ఫిబ్రవరి 15 : క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సోనపూర్‌తండాలో సంత్‌సేవాలాల్ మహా రాజ్ జయంతిని సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మనస్సుకు ఆనందం, శరీరానికి ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడాపోటీల్లో గెలుపోటములు సహజమని, ఓడిన జట్టు మరింత గెలుపు కోసం ప్రయత్నం చేయాలన్నారు. ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తున్నదని, ప్రతిభ చూపిన క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అంతకు ముందు ఫైనల్ మ్యాచ్‌లో దుప్యాతండా, సోనాపూర్ జట్లు తలపడగా, దుప్యాతండా జట్టుకు విజేతగా నిలువగా, సోనాపూర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేతలకు జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. ఇందులో మాజీ సర్పంచ్ రాథోడ్ రామారావు, మాజీ ఉప సర్పంచ్ సంతోష్, నాయకులు అహ్మద్ ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సమ్మెను జయప్రదం చేయాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 15 : దేశవ్యాప్తంగా ఈనెల 16 నిర్వహించనున్న కార్మికసంఘాల సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రాజన్న పేర్కొన్నారు. గురువారం నిర్మల్ అద్దె బస్సుల ఆర్టీసీ డ్రైవర్ల సంఘం సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు కిషన్, సాయన్న, లక్ష్మణ్ వర్మ, ఆనంద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, ఫిబ్రవరి 15 : శుక్రవారం చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఖానాపూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు నంది రామయ్య, నూతన్‌కుమార్, బొమ్మెన సురేశ్, తొడసం శంభు, సుంచుల నారా యణ, సునారికారి రాజేశ్, దుర్గం లింగన్న, శంకర్, ఎల్లయ్య, శేఖర్, గంగాధర్ పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, ఫిబ్రవరి 15 : కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయ ప్రదం చేయాలని భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జే రాజు పేర్కొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ ర్యాలీలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నూతన్ కుమార్, అధ్యక్షుడు తిరుపతి, ఇప్ప లక్ష్మణ్, హరిత, మహేందర్, మురళి, సాజిద్, ముత్తన్న, శంకర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ టౌన్ : కరపత్రాలను విడుదల చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఖానాపూర్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బీజేపీకి బుద్ధి చెబుదాం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 15 : దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా మోసం చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి పసియొద్దీన్ పేర్కొన్నారు. కార్యాలయంలో గురువారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి గట్టి బుద్ధి చెబుదామని, దేశంలో నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో ప్రైవేటీకరణ పెరిగిందన్నారు. రోజురోజుకు నిత్యావసర ధరలు పెరుగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో మతతత్వాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. ఈ నెల 16 నిర్వహించనున్న బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు నూతన్‌కుమార్, రాజేశ్వర్, అతీక్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పసియొద్దీన్

నూనె గింజల సాగుపై దృష్టి సారించాలి

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 15 : రైతులు నూనె గింజల సాగుపై దృష్టి సారించడం వల్ల తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని ఏవో అసం రవి పేర్కొన్నారు. గురువారం బావాపూర్ (ఆర్) గ్రామంలో భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు నూనె గింజల సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని షెడ్యూల్డ్ రైతులకు జేసీ ఎస్-1020 రకం నువ్వు విత్తనాలు సరాఫరా చేశారు. ప్రస్తుతం మొలక దశలో ఉన్న పంటను నూనె గింజల పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సురేశ్, ఏవో అసం రవి పరిశీలించారు. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజర్ రత్నాకర్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఏవో అసం రవి

రైల్వేలైన్ కోసం ఐక్యంగా పోరాడుదాం

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 15 : నిర్మల్ ఆర్మూర్ రైల్వేలైన్ నిర్మాణం కోసం అందరం కలిసి ఐక్యంగా పోరాడుదామని ర